కోట శ్రీనివాసరావు మృతి బాధాకరం

సినీ పరిశ్రమకు ఆయన లేని లోటు తీర్చలేనిది

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైవిధ్యభరితమైన పాత్రలతో సినీప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో సినీ నటుడు కోటా శ్రీనివాస్ రావు మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారని చెప్పారు. తన నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారని గుర్తు చేశారు. ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 1999లో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన, ప్రజాసేవతోనూ మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్నారని ఎంపీ తెలిపారు.

14, 15 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆణిమాసం చివరన ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ఈనెల 15,16 తేదీల్లో రెండురోజులు విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. ఈనెల 15వ తేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16 బుధవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ఇదే సమయంలో 14, 15 తేదీల్లోనూ రెండు రోజులపాటు విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.

శిథిలావస్థలో పశువైద్య కేంద్రాలు

- కొద్దిపాటి వర్షానికే తడిచిపోతున్న మందులు
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న పశువైద్యాధికారులు

ప్రజాశక్తి- గంగవరం

గంగవరం మండలం గుండిగల్లు, గంగ్రాజుపల్లి, పత్తికొండ పంచాయతీల్లో ఎప్పుడో ఏళ్ల క్రితం నిర్మించిన పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థలో కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. పైకప్పులు పూర్తిగా ఊడిపోయి ఇనుప కమ్మీలు బయటకు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాలు మొదలు కావడంతో కొద్దిపాటి వర్షానికి పశువైద్యశాలలోని మందులు అన్నీ తడిచిపోతున్న పరిస్థితి. ఇక వైద్యకేంద్రం ముందు అయితే చెరువులను తలపించేలా వర్షపు నీరు నిలిచిపోతున్నాయి. పశువైద్యకేంద్రంలో ఉన్న చిన్న చిన్న గదుల్లోనే ప్రభుత్వం పాడి రైతులకు పంపిణీ చేస్తున్న మొక్కజొన్నలు, పశుగ్రాసం సంబంధించిన విత్తనాలు ఉంచాల్సి ఉంది. అయితే పశువైద్య కేంద్రంలోని చిన్నచిన్న గదుల్లో వాటిని ఉంచడానికి సరిపడా స్థలం లేదని, వాటిని కూడా గదుల్లో నిల్వ ఉంచితే ఉన్న ఇరుకు గదిలోనే విధులు నిర్వహించాల్సి వస్తుందని వైద్యాధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం అన్ని శాఖలకు నూతన భవనాలు మంజూరు చేసి ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకొని ఆ కార్యాలయంలో సంబంధిత అధికారులు విధులు నిర్వహిస్తున్నారని అయితే పశు వైద్య కేంద్రాలు మాత్రం ఎప్పుడో ఏళ్ల క్రితం నిర్మించిన గదుల్లోని విధులు నిర్వహించాల్సిన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు సందర్భాల్లో వర్షపు నీరు కారకుండా పైకప్పులకు కార్బన్ పట్టలను ఏర్పాటు చేసుకున్న సందర్భారాలు ఉన్నాయని, పశువులకు అందించాల్సిన ఔషదాలుక ఊడా తడిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన పశు వైద్య కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పాడి రైతులతోపాటు పశు వైద్యులు కోరుతున్నారు.

గండ్రాజుపల్లిలో ఒక రూముకే పరిమితమైన పశువైద్య కేంద్రం / శిథిలావస్థలో ఉన్న మరో పశు వైద్య కేంద్రం

నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 14వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 7వ తేదీ సోమవారం ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో కూడా వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు పోలీసుశాఖలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

చిత్తూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్' (ప్రజల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం) సోమవారం ఉదయం 10.30గంటలకు పాత డిపీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు నేరుగా తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

దేవాలయ భూముల పరిరక్షణ

ఇంటర్వ్యూ

మోహన్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన దేవాలయ భూముల సమస్యకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించి, దేవాలయాల పేరిట వన్ బీలు మంజూరు చేయనట్లు జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ తెలిపారు. దేవాలయాల భూముల పరిరక్షణ కోసం ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలియజేస్తూ.. చిత్తూరు జిల్లాలో దశాబ్దాలకు ముందు గుడి మాన్యం పేరుతో దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు, దేవాలయ అభివృద్ధి కోసం అనేకమంది దాతలు వేలాది ఎకరాలను ఇవ్వడం జరిగింది. ఇలా ఇచ్చిన భూములు అనేక ప్రాంతాల్లో అన్యాక్రాంతమైనట్లు రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వే ద్వారా తెలుస్తోంది. దేవాలయ భూముల పరిరక్షించాలని ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ద్వారా దేవాలయ భూములను పరిరక్షణ కోసం అన్యాక్రాంతమైన భూములను తిరిగి దేవాదాయ శాఖలకు అప్పగించేందుకు కృషి చేయడం జరుగుతుంది.

ప్రజాశక్తి: జిల్లాలో దేవాలయ భూములు ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయి..?

డిఆర్ఓ: జిల్లాలో మొత్తంగా 17,540 ఎకరాల దేవాలయ భూములున్నాయి. వీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ఎక్కడైనా ఆక్రమణకు గురి అయి ఉంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించడం జరిగింది.

ప్రజాశక్తి: ఆక్రమణకు గురైన దేవాలయాల భూములు గుర్తించారా..?

డిఆర్ఓ: జిల్లాలో 1343.17 ఎకరాల భూములు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించడం జరిగింది. ఇలా ఆక్రమణకు గురైన దేవాలయాల భూములు ఎండోమెంట్ కంట్రోల్‌లో ఉన్నటువంటి దేవాలయాల భూములు మాత్రమే.. ఇలా ఆక్రమణకు గురైన భూముల్లోని నిర్మాణాలను తొలగించాలని ఎండోమెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది. కోర్టుల్లో కేసులు ఉన్న వాటికి వెంటనే స్టే వెకేషన్ కొరకు కౌంటర్ దాఖలు చేస్తున్నాం.

ప్రజాశక్తి: ఇప్పటివరకు ఎన్ని ఎకరాల దేవాలయాల భూములకు వాటి పేరిట వన్ బీ లు మంజూరు చేశారు..?

డిఆర్ఓ: దేవాలయాల పేరిట ఉన్న భూములకు ఆ దేవాలయం పేరిట వన్ బీ లు మంజూరు చేస్తున్నాము. ఈ మేరకు గత ఏడాదిలో 4,866 ఎకరాలకు దేవాలయాల పేరిట వన్ బీ లు మంజూరు చేయడం జరిగింది. ఏడాది 5,500 ఎకరాలకు మంజూరు చేసాం. అలాగే 2,200 ఎకరాల దేవాలయాల భూములకు అడంగల్ నమోదు దేవాలయాల పేర్లు మార్చేందుకు కృషి జరుగుతోంది.

ప్రజాశక్తి: దేవాలయాల భూముల పరిరక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేశారు..?

డిఆర్ఓ: జిల్లాలోని దేవాలయాల భూముల పరిరక్షణ కోసం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చైర్మన్ గా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో జిల్లా ఎస్పీ, రెవెన్యూ, మునిసిపల్, జిల్లా పంచాయతీ, ఆర్ అండ్ బి, జిల్లా రిజిస్టర్, ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాల భూముల పరిరక్షణతో పాటు ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి వాటిని తిరిగి దేవాలయాల పేరిట మార్చేందుకు కృషి చేస్తుంది.

ప్రజాశక్తి: దేవాలయ భూముల లీజు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

డిఆర్ఓ: దేవాలయ భూములను లీజుకి ఇచ్చే విషయంలో తక్కువ ధరకు లీజుకిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఎండోమెంట్ నిబంధనల మేరకు వేలం నిర్వహించి లీజులు ఖరారు చేయాలని ఆలయ ఈవోలను ఆదేశాలు జారీ చేశాం. దేవాలయాల భూములకు సంబంధించి ప్రతినెలా సమావేశం నిర్వహించి ఆ నెలా వ్యవధిలో తీసుకున్న చర్యలను సమీక్షించడం జరుగుతుంది.

- మోహన్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి.

వసతి గృహంలో తనిఖీలు

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తేజ్ భరత్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలోని నిరాశ్రయుల వసతి గృహాల్లో పేదలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, మెప్మా తరపున సహకారం అందిస్తామని రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు. చిత్తూరులోని నిరాశ్రయుల వసతి గృహన్ని శనివారం రాత్రి మెప్మా మిషన్ డైరెక్టర్ తనిఖీ చేశారు. వంటశాలలో ఆహార పదార్థాల తయారీ విధానం, నిత్యావసర సరుకులు తేదీలను, వసతి పొందుతున్న వారి రికార్డులను పరిశీలించారు. అనంతరం వసతి పొందుతున్న వారి నుంచి, నిర్వహణా విధానం లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రానికి, కొన్ని వసతులు కోరారని పరిశీలించి సమకూర్చుతామన్నారు. సపోర్ట్ సంస్థ నిర్వాహకులు జోసఫ్ రాజు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. గుంటూరు ఎస్ఎంఎం మెప్మా శ్రీనివాసరావు, చిత్తూరు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర, సీఎంఎం వెంకటరమణ, టీఈఎస్ఎస్ రవి, మెప్మా సిబ్బంది, వసతి గృహ సిబ్బంది ప్రమీల, సుందర్ రాజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే తప్పుడు కేసులా..?

బాబు నైజామే మోసం చేయడం : మాజీ మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్రంలో జరుగుతున్న అరాచక అక్రమాలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టడమే తెలుగుదేశం పార్టీ నైజాం అని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలతో మోసం చేశాడని, చెప్పిన హామీలు అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నాడని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక హామీనీ పూర్తిగా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, ముఖ్యమంత్రిగా ప్రజలకు జవాబుదారీతనంలో ఉండాల్సిన చంద్రబాబు అహంకారంతో మాట్లాడుతున్నాడని అన్నారు. పైగా హామీలన్నింటినీ అమలు చేసేశానంటూ మాట్లాడటం విచిత్రంగా ఉందని, ఎవరైనా హామీలు అమలు చేయలేదంటే వారి నాలుక మందం అంటూ బెదిరింపులకు దిగుతున్నాడని చంద్రబాబు నైజమే ఇంత అన్నారు. 2019లో సీఎం అయిన తరువాత రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఉన్నా ఇచ్చిన హామీలు అమలను అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి పంటఎక్కువగా పండిస్తున్నారని, కిలో రెండు రూపాయలు అంటే ఇంత తక్కువ రేటు ఎన్నడూ చూడలేదని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మామిడి రైతులపై అన్ని అసత్యాలు చెబుతున్నాడని ఇలా అబద్ధాలు చెప్పడానికి ఆయనకు సిగ్గులేదా అని ప్రశ్నించారు. వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ బంగారుపాళ్యం మార్కెట్ యార్డు పర్యటనకు వేలాది మంది పోలీసులతో వలయం సృష్టించారని, కొండలు, తుప్పలు దాటుకుని రైతులు జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు వచ్చారని అన్నారు. చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని, మోసాన్ని తెలుసుకుని జగన్మోహన్ రెడ్డి సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌ను, రైతులను ఉద్దేశించి దండుపాల్యం బ్యాచ్ అంటూ టీడీపీ నేతలు మాట్లాడారని రైతులంటే గొంతులు కోసే దొంగలని వారికి ఉన్న ఉద్దేశాన్ని బయటపెట్టారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాష, ఎంపీపీ అకిసాని భాస్కర్ రెడ్డి, ఫక్రుద్దీన్ షరీఫ్, కొండవీటి నాగభూషణం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

స్టోన్ డస్ట్ ముసుగులో
తమిళనాడుకు ఇసుక తరలింపు

- ఏడు టిప్పర్లు స్వాధీనం
- ఏడుగురు డ్రైవర్లు అరెస్ట్

ప్రజాశక్తి- విజయపురం (నగరి): తమిళనాడు సరిహద్దు వద్ద స్టోన్ డస్ట్ ముసుగులో ఇసుకను తీసుకెళుతున్న ఏడు టిప్పర్లను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. 90 శాతం ఇసుకతో నిండిన ఈ టిప్పర్లలో పై పూతలా పది శాతం మాత్రమే స్టోన్ డస్ట్ ఉండటాన్ని గమనించారు. టిప్పర్ డ్రైవర్లు తమిళనాడుకు కనకమ్మ సత్రంకు చెందిన వి.జయక్రిష్ణ (38), కల్పాకంకు చెందిన ఎస్.పాండియన్ (42) కల్లకురిచ్చికి చెందిన ఎ.అజిత్ కుమార్ (29), పెరమందూర్‌కు చెందిన ఎం.ప్రవీణ్ కుమార్ (28), కన్యాకుమారికి చెందిన ఎఎస్.శ్రీజిత్ (26), తాంబరంకు చెందిన ఎన్.అశోక్ (31), నగరి మండలం గుండ్రాజుకుప్పం గ్రామానికి చెందిన వి.దేవరాజులు (62)లను అరెస్టు చేశారు. సీఐ విక్రమ్, తహశీల్దార్ రవికుమార్‌ల కథనం మేరకు ఆదివారం వేకువ జామున రాబడిన సమాచారం మేరకు, సీఐ, తహశీల్దార్ తమ సిబ్బందితో నగరి -తిరుత్తణి మెయిన్ రోడ్‌లో తమిళనాడు రాష్ట్ర సరిహద్దు వద్ద తమిళనాడుకు ఇసుకతో వెళుతున్న ఏడు టిప్పర్లను పట్టుకున్నారు. ఇసుకపై స్టోన్ డస్ట్ వేసి కొంతకాలంగా తరలిస్తున్నట్లు తెలుసుకున్నారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకొని విచారించగా చెన్నై నుంచి నగరికి వచ్చి గుండ్రాజుకుప్పం వద్ద గల వేల్ అండ్ కో స్టోన్ క్వారీని లీజుకు తీసుకున్నాడు. తమిళనాడులోని కొంత మంది లారీ ఓనర్‌లను సిండికేట్ చేసి అన్నమయ్య జిల్లా రాజంపేట లోని ఇసుక రీచ్ నుంచి ఇసుకని లోడ్ చేసుకొని, నగరిలోని వేల్ అండ్‌కో క్రషర్ వద్దకు తెచ్చేవాడు. అక్కడ ఇసుకపై స్టోన్ దస్టు నింపి పరదాలు కట్టి సరిహద్దు దాటించేస్తూ వచ్చాడు. స్టోన్ డస్ట్ తరలింపులో ఎలాంటి నిబంధనలు లేకపోవడంతో సులభంగా సరిహద్దు దాటించేసేవారు. ఇలా కొన్ని నెలల పాటు చేస్తున్న వీరు పెద్ద మొత్తంలోనే కాసులు కూడా గడించారు. ఇలా తరలిస్తుండటంపై పోలీసులకు సమాచారం అందడం, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు టిప్పర్లను పట్టుకోవడంతో అసలు బండారం బయటపడింది. అంతరాష్ట్ర ఇసుక స్మగ్లింగ్ వెలుగుచూసింది. తహసీల్దార్ సమక్షంలో ఇసుకను సీజ్ చేసిన సీఐ, నిందితులను రిమాండ్‌కు తరలించారు. త్వరలో క్రషర్ నిర్వాహకుడు భరత్‌ను, తెరవెనుక ఉన్న ప్రధాన సూత్రదారులను పట్టుకుంటామన్నారు. ఇసుక టిప్పర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనభరచిన రెవెన్యూ సిబ్బంది మేఘవర్ణం, గోవిందరెడ్డి, వెంకటపతి, పోలీసులు గజేంద్ర, అశోక్, సత్య, పురుషోత్తం, శేఖర్, ప్రరవీ, కిషోర్, రమేష్‌లను సీఐ, తహశీల్దార్ అభినందించారు.

రాయుడి హత్య కేసులో రాజకీయ కోణం..?

రిమాండ్‌కు వినుత దంపతులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనంగా మారిన జనసేన కార్యకర్త రాయుడు హత్య కేసులో రాజకీయ కోణం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తొలుత ఈ హత్య వినుత దంపతుల వ్యక్తిగత వ్యవహారాల కారణంగానే జరిగిందని అనుకున్నారు. కానీ రాయుడి హత్యోదంతం బయటపడ్డ శనివారం నాడే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి విచారం వ్యక్తం చేశారు. ఈ హత్యకు రాజకీయాలు పులమొద్దని సూచించారు. అయితే రాయుడి హత్య కేసులో నిందితులుగా ఉండి పులాల్ జైలుకు రిమాండ్ ఖైదీలుగా వెళ్తున్న క్రమంలో వినుత దంపతులు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఒక మహిళను రాజకీయంగా ఎదగనీయకుండా అణగదొక్కే క్రమంలో కొందరు నీచ రాజకీయాలు చేస్తున్నారనీ, తాను బయటకు వచ్చాక వారి సంగతి తెలుస్తానంటూ వినుత హెచ్చరించారు. వినుత భర్త చంద్రబాబు ఏకంగా బొజ్జల సుధీర్ రెడ్డి పై ఆరోపణలు చేయడం రాయుడు హత్యలో రాజకీయ కోణాలు ఉన్నాయనిడానికి బలాన్ని చేకూరుస్తున్నాయి. ఏది ఏమైనా పోలీసుల విచారణలో అన్ని విషయాలు తేలనున్నాయి.

స్వగ్రామానికి చేరిన రాయుడు మృతదేహం

జనసేన కార్యకర్త, వినుత దంపతుల వ్యక్తిగత సహాయకుడు రాయుడు అలియాస్ శ్రీనివాసులు మృతదేహం ఆదివారం స్వగ్రామమైన శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని బొక్కిసంపాలెం గ్రామానికి చేరుకుంది. రాయుడి హత్య కేసులో నిందితులుగా ఉన్న జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు, మరో ముగ్గురు నిందితులు ప్రస్తుతం చెన్నై పులాల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. కాగా రాయుడు మృత దేహం ఆదివారం ఉదయం బొక్కిసంపాలేనికి చేరుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. రాయుడి సోదరి నాకు నువ్వు తప్ప ఇంకెవరు ఉన్నారు రా అంటూ.. రోదించడం చూపరులను కంటతడి పెట్టించింది.

రాయుడు (ఫైల్ ఫోటో)

మృత దేహం వద్ద రోదనలు

నిరాధార ఆరోపణలు తగవు : టీడీపీ నాయకులు

ప్రజాశక్తి - రేణిగుంట: తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్ని హత్య చేశారన్న నేరారోపణలో అరెస్టయిన జనసేన నాయకులు కోటా వినుత, కోట చంద్రబాబులు.. ఎమ్మెల్యే సుధీర్ పై నిరాధార ఆరోపణలు చేయటం తగదని రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషాలు తెలిపారు. శనివారం రాత్రి చెన్నైలో కోర్టుకు తీసుకుని వెళ్లేటప్పుడు కోటా వినుత దంపతులు తమ తప్పేమీ లేదంటూ ఇదంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేశారని ఆరోపించడం అసత్యమని వారు ఖండించారు. నేరారోపణ వచ్చినప్పుడు దాన్ని నిరూపించుకునే బాధ్యత వారిదేనన్నారు. అలా చేయకుండా ఇతరులపై అబాండం మోపటం విడ్డూరంగా ఉందన్నారు. అనవసరంగా తమ ఎమ్మెల్యేపై నిందలు వేస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. హత్య కేసులో అరెస్టవటంతో వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో బృందావన్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గుంటూరు జిల్లా నరసారావుపేటలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో 2025- 2026 ఏపీ మోడరన్ పెంతాలన్ రేసర్ నిర్వహించిన ఆటల పోటీలలో చిత్తూరు నగరం సంతపేటలో గల బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిడి.సాయి భార్గవ్ అండర్- 17 పరుగు పందెంలో బ్రౌన్జ్ మెడల్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి ఆదివారం ఓ ప్రకటనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన సాయి భార్గవ్‌ను పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

ఎమ్మెల్యే థామస్‌ను కలిసిన వినోద్‌నాయుడు

ఎమ్మెల్యేను కలిసిన యువనేత

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వివి.ఎంథా మస్‌ను మండలానికి చెందిన టిడిపి యువనేత వినోద్ నాయుడు కలిశాడు. ఆదివారం గంగాధర నెల్లూ రు మండలం వరత్తూరు పంచాయతీ కనికాపురం గ్రామానికి చెందిన వినోద్ నాయుడు ఎమ్మెల్యేను తిరుమ లలో కలిశాడు. ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ఆలయం వెలుపలికి వస్తున్న సమయంలో వినోద్ నాయుడు కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర మంతి చేతుల మీదుగా ఉద్యోగ ఎంపిక పత్రం అందుకుంటున్న దీపక్‌రాజా

పీఎం రోజ్‌గార్ మేళాకు దీపక్ రాజా

ప్రజాశక్తి - రొంపిచర్ల: పుంగనూరు నియోజకవర్గ రొంపిచర్ల మండలం నగిరిపల్లికి చెందిన వల్లిపాగు దీపక్ రాజా ప్రధానమంత్రి రోజ్‌గార్ మేళాలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లో శనివారం సదరన్ రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన రోజ్ మేళాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా దీపక్ రాజా నియామక పత్రం అందుకున్నారు. నగిరి కాడపల్లికి చెందిన సుమతి, కోహినూర్ రాజా కుమారుడైన వల్లిపాగు దీపక రాజా బీటెక్ పూర్తి చేశారు. 2023లో నిర్వహించిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి ఆ విభాగంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ మేరకు దేశ వ్యాప్తంగా 51 వేల ఉద్యోగాల నియామకాలను కేంద్ర ప్రభుత్వం రోజుగార్ మేళా పేరుతో చేపట్టింది. దీపక్ రాజా జియోలాజికల్ మైనింగ్ విభాగంలో జేఈగా ఎంపిక కావడంపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేటలో ప్రభుత్వ ఆర్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీషు మీడియం 5, 6, 7, 8 ,9 వ తరగతులలో భర్తీకాని ఖాళీలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఎ జోత్స్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ పెద్దపంజాణి శంకర్రాయలపేటలోని బిసి గురుకుల పాఠశాలలో ఉదయం 10.30గంటల నుండి 12.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికెట్ తో ఈనెల 12నుండి 18 తేదీల మధ్య పాఠశాలలో దరఖాస్తు ఫారాలను పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఈనెల 18వ తేదీ లోగా పాఠశాలలో అందించి హాల్ టికెట్ పొంద వచ్చన్నారు. మరిన్ని వివరాలకు పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులను 9515764818 నెంబరు ద్వారా సంప్రదించాలని కోరారు.

కల్యాణ మండపానికి విరాళం అందిస్తున్న దాత

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన స్వయం స్వయంబేశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణం కోసం సోమలకు చెందిన వరదం సాంబయ్య పద్మావతమ్మ దంపతులు 50వేల 116 రూపాయల విరాళాన్ని ధర్మకర్త బివి సోమశేఖరకు ఆదివారం ఆలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో వరదం వెంకటరమణ, చంద్రమౌళి, లింగన్న, ప్రసాదు, రామ్మూర్తి, వెంకటరమణ పాల్గొన్నారు.

కంటి చికిత్సకు16 మంది ఎంపిక

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం సమీపంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ఆవరణలో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రి తిరుపతి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గత నెల వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 60 మంది ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. వారికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు అందించారు. ఆదివారం నూతనంగా కంటి పరీక్షలు నిర్వహించి 16 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేశామని వైద్యాధికారి సింధు తెలిపారు. కంటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి

మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు మానవత ఆర్గనైజేషన్ ఛైర్మన్ రామచంద్ర, గౌరీ శంకర్, అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి బివి సురేష్, కృష్ణమూర్తి, రమేష్ రమణ, గఫార్ సాహెబ్, అక్రమ్ బాష, సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: టిడిపి

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'ను మండలంలోని నెల్లేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు, అభివృద్ధిని వివరించారు. నెల్లేపల్లి గ్రామం, నెల్లేపల్లి దళితవాడలో నిర్మించిన సిసి రోడ్లను మంత్రులు ఈ సందర్భంగా ప్రారంభించారు. ప్రజాసంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గంగాధర నెల్లూరు రూపురేఖలు మార్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధం వుందన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ భవిష్యత్తులో గంగాధర నెల్లూరు రూపురేఖలను మార్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి ఈ ఆనంద రెడ్డి, ఎంపీడీవో కృష్ణ మహేష్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి చిట్టిబాబు నాయుడు, మండలం టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, హరీష్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం పాల్గొన్నారు.

కార్వేటినగరం : పంచాయతీ పరిధిలోని కత్తెరపల్లి, ఆలాత్తూరు పంచాయతీలో ఆదివారం 'సుపరిపాలనకు తొలి అడుగు'ను టిడిపి



కార్వేటినగరం లో

మండల అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, రాజా ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు రాజా, క్లస్టర్ ఇన్‌చార్జ్ మండల కార్యదర్శి రాజేంద్రరెడ్డి, కృష్ణాపురం డ్యాం ఛైర్మన్ అన్నామలై, యూనిట్ ఇన్‌చార్జ్ బీగాల రమేష్, హేమంత్ రెడ్డి, పరందాం, గిరీష్ రెడ్డి, భీమయ్య, మోహన్, తంగవేలు, ఏకాంబరం, భాస్కర్, ఉమాపతి, దయానిధి, లక్ష్మీపతి, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

రామకుప్పం: కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి పథకాలు అమలు అవుతున్నాయని మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆదివారం పంద్యాల మడుగు, రామకుప్పం పంచాయతీలో సుపరిపాలనలో భాగంగా ఇంటింటికి కరపత్రా లు పంచిపెట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని టిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సుపరిపాలన సాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ వెంకటరమణ, పంచాయతీ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, క్లస్టర్ కో ఇన్‌చార్జ్ నవీన్ , నేతలు శ్రీనివాసులు, కేశవరెడ్డి, సుబ్బన్న, చలపతి, సాహిత్ రెడ్డి, సురేంద్ర, నరేష్ , అశోక్ పాల్గొన్నారు.

చెరువులు కబ్జా

- నిద్రావస్థలో అధికారులు
- కనుమరుగు కానున్న తటాకాలు
- రైతులు అయోమయం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో పలు చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. క్రమంగా ఆక్రమించి పంటలు సాగుచేస్తుండడంతో రైతులకు నీళ్లు అందించే చెరువుల విస్తీర్ణం తగ్గిపోయి తటాకాలు కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడి వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. వీటిని పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో వుండడంతో చెరువుల కబ్జాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. దీంతో రైతులు అయోమయానికి గురై ఆందోళనకు గురవుతున్నారు.

బైరెడ్డిపల్లి మండలంలో కబ్జాకు గురవుతున్న చెరువులు

చెరువుల కబ్జా

బైరెడ్డిపల్లి మండలంలో అనేక చెరువులు క్రమక్రమంగా కబ్జాలకు గురి అవుతున్నాయి. బైరెడ్డిపల్లి మండలంలోని పెద్ద చెరువు, కడపనత్తం చెరువు, లక్కనపల్లి చెరువు, మేకల నాగిరెడ్డిపల్లి చెరువు, ఇలా పలు చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. బైరెడ్డిపల్లి పెద్ద చెరువు కమ్మనపల్లి పంచాయతీ భాగానికి 75 ఎకరాలు, గంగినాయన పల్లి పంచాయతీ భాగానికి 70 ఎకరాలు, బైరెడ్డిపల్లి పంచాయతీ భాగానికి 62 ఎకరాలు మొత్తం సుమారు 207 ఎకరాల పైచిలుకు గుండుబావిలా నిండుగా నీటితో కళకళలాడాల్సిన ఈ చెరువు కాస్త విస్తీర్ణంగా బాగా తగ్గిపోయి కనుమరుగయ్యే దుస్థితికి చేరింది.

రైతుల అయోమయం

పూర్వం చెరువులను సహజ వనరుగా భావించి పెద్ద తటాకాలుగా తవ్వించి చెరువుల నిర్మాణాలు చేపట్టారు. చెరువులో ఎంత నీరు నిలువ ఉంటే భూమి అంత సారవంతంగానూ నీటి శాతం ఎక్కువగానూ ఉంటుంది. అయితే ఇప్పటి పరిస్థితుల్లో నీరు ఇంకడం లేదు. నీరు భూమిలోకి ఇంకకపోతే బోర్లలో నీరు ఉండదు. రాయలసీమ వంటి వర్షాభావ ప్రాంతంలో బావులు, చెరువులు, బోర్లపైనే ఎక్కువగా రైతులు ఆధారపడి పంటలు పండిస్తుంటారు. చెరువులలో నీళ్ల నిలువ ఉండడం ఎంతైనా అవసరం. చెరువులను ఆక్రమించి మట్టిని ఎత్తుగాతోసి చదును చేసి పంటలను పండించుకోవడం వల్ల వర్షాలు పడి నీరు నిలవాల్సిన సమయం వచ్చినప్పుడు ఆ నీరు కాస్త పల్లానికి వెళుతోంది. గత సంవత్సరం మండలంలో విరివిగా వర్షాలు పడి చెరువులు నిండిపోయి మరవలు వెళ్లాయి. గతంలో ఒకసారి చెరువు నిండితే కొన్ని సంవత్సరాల పాటు ఆ చెరువుపై ఆధారపడి బావులన్నీ నిండుగా ఉండేవి. రైతులు పంటలు పండించు కునేవారు. ఇప్పుడు చెరువులు నిండినా సంవత్సరం లోపే ఇంకిపోతున్నాయి. చెరువులోని ఇసుకను తరలించడం, మట్టిని తవ్వేయడం దీనికి ప్రధాన కారణంగా వుంది. చెరువులు కబ్జాలు చేసి ఆ చెరువుపై మట్టిని తోలి పంటలు పండించుకోవడమే రెండవ కారణమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులలో షెడ్డులు వేసుకొని విద్యుత్ ట్రాన్సుఫార్మర్లు బిగించు కుని బోర్లు వేసుకొని పంటలను యథేచ్ఛగా పండిస్తున్నారు. రైతులు చెరువు కట్ట కింద పంటలను పండించుకోవడం తెలిసిన విషయమే. ప్రస్తుతం చెరువులలోనే పంటలు పండించేస్తుండడం వల్ల దిగువ ప్రాంతాల రైతులకు బోర్లలో నీళ్ల లేక ఇబ్బంది పడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి వుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిద్రావస్థలో అధికారులు

కరువు పనులలో భాగంగా చెరువు చుట్టూ కందకాలు తవ్వించడానికి ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయలు ఇప్పటికే మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ డబ్బును ఉపయోగించి చెరువు చుట్టూ రెవెన్యూ అధికారులు సర్వే చేయించి హద్దులను గుర్తించి కందకాలను తవ్వించి ఇతరులు చెరువులు ఆక్రమించకుండా చర్యలు చేపట్టాలని మండల రైతులు , నాయకులు కోరుతున్నారు.

తగు చర్యలు తీసుకుంటాం..

సమస్య మా దృష్టికి వస్తే వెంటనే స్పందిస్తాం.. సర్వే నిర్వహించి చెరువులు కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకుంటాం..రైతులకు ప్రయోజన కరంగా వుండేలా చేస్తాం..

- ప్రసన్నకుమార్, మండల తహశీల్దారు.

రోగులకు వైద్యసేవలు అందిస్తున్న కంటి వైద్య నిపుణులు

నేత్ర శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మండలంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారు 55 మంది ఒబీకి హాజరు కాగా వారికి డాక్టరు మురళి కృష్ణ కంటి పరీక్ష నిర్వహించి 35 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. వారికి చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్లో ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించి ఇంటికి చేరే ఉచిత ఖర్చులతో మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ ఖర్చులన్నీ చూసు కుంటారని ట్రస్ట్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డాక్టరు మురళిక్రిష్ణ, డాక్టరు శ్రీనివాసులు, డాక్టరు రమణ, డాక్టరు గంగారం చంద్ర, చిన్నప్ప , మండల ప్రజలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

మహిళా కార్యకర్త మృతికి నివాళులు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని పాలరేవు గడ్డ గ్రామంలో బాలమురుగన్ దేవాలయ ధర్మకర్త సతీమణి, టిడిపి మహిళా కార్యకర్త నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న టిడిపి నేతలు ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి తరపున వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, నేతలు జయశంకర్, గిరిదాసు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన త్యాగరాజ సంకీర్తన కచేరి

ప్రజాశక్తి -గంగవరం: గంగవరం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ఆదివారం జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన త్యాగరాజ సంకీర్తన కచేరి శ్రోతలను అలరించింది. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు సాయి తేజస్ చంద్రశేఖర్ (గానం) అర్జున్ దినకర్ (వయోలిన్) జిఎస్ నాగరాజు (మృదంగం) సుమనా చంద్రశేఖర్(ఘటం) చేసిన కచేరి ఆద్యంతం శ్రోతలను కట్టిపడేసింది. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాథం నాయుడు మాట్లాడుతూ సంగీతానికి అనువైన భాష తెలుగు మాత్రమేనన్నారు. తెలుగు భాషను కాపాడుకున్నప్పుడే సంగీత సాహిత్యాలు మనగలుగుతాయన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప విద్వాంసులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెటిడి

త్యాగరాజ సంకీర్తనలను ఆలపిస్తున్న కళాకారులు

నిర్వాహకులు ధనంజయ, రాఘవేంద్ర, ప్రణమ్య, సాయి తేజస్విని, డాక్టర్ రజని, హరిత, విద్య, నవీన్, శ్రీపురం సీతారామయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, బాలసుందరం, ఎల్లంపల్లి నరేంద్రబాబు, విజయ్ కుమార్, దేవేంద్ర పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

హామీలు అమలు ఏదీ?

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి -సోమల: కూటమి ప్రభుత్వం ఇచ్చి హామీలు నరవేర్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని వీటిని ప్రజలు గుర్తించే విధంగా 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ' కార్యక్రమంలో క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల వ్యతిరేకతను బలంగా తెలిపేందుకు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి మోసాల గురించి వివరించాలని పుంగనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన సోమల లోని నెల్లిమంద మార్గంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తలు, నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యూ ఆర్ కోడ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతో పాటు 143 హామీలను అమలు చేస్తానని చెప్పారని ప్రతి ఇంటికి డబ్బులు చేకూరే విధంగా 'అంత ఇస్తాం.. ఇంత ఇస్తాం..' అని చెప్పి బాండ్లు మీద సంతకాలు కూడా చేశారని అయితే ఇప్పుడు హామీలు అమలు చేసే పరిస్థితి కనిపించక పోగా మాయమాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలబడ్డారన్నారు. కరోనా సమయంలోనూ జగన్మోహన్ రెడ్డి పథకాలను అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తోందన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు పెంచారని, తల్లికి వందనం అమలుకు 13 వేల కోట్లు అవసరం అయితే కేవలం ఎనిమిది వేల కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఉచిత బస్సు అమలులో కూడా మెలికలు పెట్టి మహిళలకు అన్యాయం చేస్తున్నారని, కేవలం దోచుకునే ధోరణిలోనే చంద్రబాబు పాలన సాగుతోందని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా గ్రామాల అభివృద్ధి ఊసే లేదని సంక్షేమ పథకాలు కూడా అమలుకు నోచుకోవడం లేదని వీటన్నిటిని వైసిపి నాయకులు, కార్యకర్తలు గుర్తించి గ్రామాల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను క్యూఆర్ కోడ్ ద్వారా చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణ: తహశీల్దారు

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : ప్రకృతి వ్యవసాయానికి ఆదరణ పెరుగుతోందని తహశీల్దారు లోకనాథపిళ్లై అన్నారు. మండలంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గోవిందరెడ్డి కాంప్లెక్స్‌లో(పృథ్వి మిత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ) వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని తహశీల్దారు లోకనాథ పిళ్లై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రకృతి వ్యవసాయంపైనే ఎక్కువ ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. క్రిమిసంహారక మందులను రైతులు ఎక్కువ మోతాదులో పంటలపై పిచికారీ చేయడంతో ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపిస్తుందన్నారు. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం లోగో ఆధారిత పంటలనే తీసుకుంటే ఆరోగ్యం బాగా ఉంటుందన్నారు. ఈ కేంద్రాన్ని చూస్తే పాత రోజులు గుర్తుకొస్తాయని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నవారా రక్తసాలి పోక్కూర్ కళాకార్ పుంగార్ మాపళ్లై సాంబ, కాలాబట్టి, బహు రూపీ కకోడీ , మైసూర్ మల్లిగా సిద్దసనాల రాజముడి, చిట్టి ముత్యాలు ఇలా దేశవాలీ వరి రకాల ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు అందుబాటులో ఉన్నాయని పృథ్వి మిత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దారు

సహపంక్తి భోజనం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు సమీపంలోని అక్కగార్లు, గుర్రపు స్వాములకు శాలివాహన వంశస్థులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం శాలివాహన వంశస్థులకు చెందిన పలు కుటుంబాల వారు కలిసి మహిళలు పూజలు చేశారు. అనంతరం పలువురు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు.

క్రైం న్యూస్

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి- గంగవరం:

మండలం లోని కొత్తపల్లె పంచాయతీకి చెందిన కృష్ణారెడ్డి భార్య మునిరత్నమ్మ ఈనెల 8వ తేదీన అలిగి ఇంటినుండీ వెళ్లిపోయిందని గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మునిరత్నమ్మకు వివాహమై 31 సంవత్సరాలు పూర్తి కాగా, ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉన్నారని. కుటుంబ పోషణకు కొంతమంది వద్ద అప్పు చేశానని, ఈ విషయంపై తాను ఇంటిలో లేని సమయంలో అప్పు ఇచ్చిన వ్యక్తులు ఈనెల 8వ తేదీ తన భార్య వద్దకు వచ్చి తీసుకున్న అప్పు వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు తెలిసిందన్నారు. జరిగిన ఈ పరిణామానికి మనస్తాపం చెంది అలిగి ఇంటి నుండి వెళ్లిపోయిందన్నారు. కూలికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి విషయం తెలుసుకొని చుట్టుపక్కల గ్రామాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినా ఎక్కడా తన భార్య జాడ దొరకలేదని, ఎవరికైనా తెలిస్తే 9611291075, 9959670776, 9390998698 నంబర్ లకు తెలపాలని కోరారు. బాధితుని ఫిర్యాదు మేరకు గంగవరం పోలీసు స్టేషన్‌లో మహిళ అదృశ్యం కేసు నమోదు చేసినట్లు విలేకరులకు తెలిపాడు.

టైరు పగిలి వ్యాపించిన మంటలకు దగ్ధమవుతున్న కారు

కారు టైరు పగిలి మంటలు

-అగ్నికి ఆహుతైన కారు - ప్రయాణికులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి -బంగారు పాలెం:

కారు టైరు పగిలి మంటలు వ్యాపించడంతో ఆ మంటల్లో కారు దగ్ధమైంది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన మండలంలోని మొగిలి వెంకటగిరి సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ప్రమాదంలో గాయపడిన వారి కథనం మేరకు తమిళనాడు రాష్ట్రం కాంచీపురానికి చెందిన తాండవ మూర్తి ఆరోగ్యం సరిలేక పలమనేరు సమీపంలోని విరుపాక్షిపురంలో నాటు మందులు తీసుకుని తిరుగు పయనమయ్యారు. మొగిలి వెంకటగిరిని సమీపిస్తుండంతో కారు టైరు పగిలి కారు అదుపు తప్పి బోల్తా పడింది. క్షణాల్లో కారులో మంటలు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. స్థానికులు గుర్తించి కారులో ఉన్న వారిని బయటికి తీశారు. ఈ సంఘటనలో తాండవ మూర్తి కొడుకు కార్తికేయన్, కోడలు అశ్వినికి గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎవరికి హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

బైక్ దొంగను పోలీసులకు అప్పగించిన ప్రజలు

బైక్ దొంగ పోలీసులకు అప్పగింత

ప్రజాశక్తి -పలమనేరు: స్థానిక బస్టాండులో ద్విచక్ర వాహనం దొంగతనానికి పాల్పడుతున్న ఓ దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించిన వైనం ఇది.. పలమనేరు ఆర్‌టిసి బస్టాండ్‌లో ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో బస్టాండ్ నవీన్ మొబైల్స్ యజమాని నవీన్ పల్సర్ బైకును గంగవరం మండలం సి కీలపట్లకు చెందిన షేక్ మహమ్మద్ అపహరించుకుని పోతుండగా నవీన్, స్థానికులు గుర్తించి అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఆర్‌టిసి బస్టాండ్ ఏరియాలో పోలీసుల నిఘా తగ్గిందని పర్యవసానంగా తరచుగా బస్టాండ్ ఆవరణలో దొంగతనాలు, విద్యార్థుల గొడవలు తరచుగా చోటుచేసు కుంటున్నాయని సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్ :

ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్ పోటీలు తిరుపతిలోని గిరిజన భవన్ ఇండోర్ హాల్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో సబ్-జూనియర్, క్యాడెట్ (బాయ్స్ అండ్ గర్ల్స్) విభాగాల్లో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ క్రీడా భారతీ అధ్యక్షులు ఎం.వి. మణిక్యాలు (ఒలింపియన్), సి. చంద్రప్ప, ఏపీ క్రీడా భారతీ కార్యదర్శి పి.ధనంజయ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సశిధర్, విశ్వం విద్యాసంస్థలు అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ తిరుపతి జిల్లా మాజీ కార్యదర్శి జయరామయ్య, ఏపీ ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి మురళీకృష్ణ, ఏపీ గ్రాప్లింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఏ.జి. రేఖా రాణి, విష్ణువర్ధనిలు పాల్గొనట్లు ఏ.పి. స్పోర్ట్స్ క్రీడ భారతీ జాయింట్ సెక్రటరీ, సభాధ్యక్షులు సురేంద్ర రెడ్డి తెలిపారు.

IN THE COURT OF THE X ADD
DISTRICT JUDGE CUM MOTO
ACCIDENTS CLAIMS TRIBUNAL: T
M.V.O.P. No. 77 of 2024
K. Khasim and another ...Petitic
Vs
G. Koteswaran and others ...Respond
NOTICE TO RESPONDENT NO
G. Koteswaran S/o Govindarajulu, resi
D. No. 5-88, Chamundeswari, Doddipa
Chittoor town and mandal, Chittoor dis
Please take notice that the above
filed by the petitioners under section 1
of M.V. ACT for grant of compens
Rs.5,00,000/-, for the death of their
motor accident occurred on 30.07.
about 01.00 P.M. in front of their hou
Maszid, Indiramma colony, Rom
caused by the driver of the tractor a
bearing Nos. AP 39 J 7895 & AP 39
respectively. The above op is p
07.08.2025 for your appearance. Pleas
on that day at 10.30 A.M. personally o
your advocate before the above cour
your objections, if any. otherwise the m
be decided ex parte.
Hearing date; 07.08.2025
M. SREEDHAR RE
Advocate for the petitioners, Tiru